సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 14, జనవరి 2024 పేజీలు - 8


# జాతీయ క్రీడాకారుడినీ అభినందించిన ఎమ్మెల్సీ



హాలియా, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నందు జాతీయ స్థాయి యస్.జీ. యఫ్ అండర్ 19విభాగంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పెద్ద వూర మండలం, కె.కె.తండా చెందిన రమవత్ సంపత్ నాయక్ ఎంపికైన సందర్భంగా క్రీడాకారుడిని అభినందించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ఈనెల 24 నుండి 28 వరకు కర్ణాటకలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు నుంచి ఎంపికైన జాతీయ క్రీడాకారుడిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతీ పురుషోత్తం, రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సత్యనారాయణ రాజు, హజారిగూడెం ఉప సర్పంచ్ జలీల్, కబడ్డీ కోచ్ ఆవుల చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా ఎదుర్కోలు









నల్లగొండ అర్బన్‌న్యూస్ : ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శనివారం రాత్రి నల్లగొండలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదా రంగనాయక స్వాముల ఎదుర్కోలను కనుల పండుగగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను సేవల ద్వారా తోడుకొని వచ్చి ఆలయం ఆవరణలో ఎదురెదురుగా ఉంచి ఎదుర్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారి వైపు మహిళలు స్వామివారి వైపు పురుషులు రెండు జట్లుగా ఏర్పడి పెళ్లి కంటే ముందు జరగాల్సిన లావాదేవీలు లాంఛనాల గురించి ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా వ్యంగ వచనాలతో జరిగిన వాదోప వాదాలు భక్తులకు నవ్వులు పూలు పూయించారు. కార్యక్రమంలో ప్రవచన కర్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు, బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాలతి దంపతులు, కార్య నిర్వాణ అధికారి జయరామయ్య, వికాస తరంగిణి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ ఆగినట్టేనా.....?

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో జాప్యం

## పూటకో తిరకాస్......రోజుకో అభ్యంతరం

## ఎస్‌జిటిలకు ప్రమోషన్లు కల్పిస్తేనే

## ఖాళీల పై స్పష్టత వచ్చే అవకాశం

## పండిట్, పిఈటీల అప్‌గ్రడియేషన్ పై

## ఉపాధ్యాయుల నిరీక్షణ

## మెగా డిఎస్సీకోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత



**నల్లగొండ జిల్లా బ్యూరో**

విద్యా వ్యవస్థను పటిష్టం చేసి బడులు లేని గ్రామాలు లేకుండా మెగా డిఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటన నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించాయి. ప్రస్తుతం సాధారణ బదిలీలు పదోన్నతుల ప్రక్రియ నిలిచి పోవడంతో డిఎస్సీపై నీలి నీడలు అమురుకున్నాయి. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల వ్యవహారం కొలిక్కి వచ్చి పాఠశాలలో ఎస్‌జిటిలతో పాటు మిగిలిన టీచర్ల ఖాళీల వివరాలపై స్పష్టత వస్తేనే డిఎస్సీ ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. నల్లగొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటిలు, బాషా పండితులు, క్రాఫ్ టీచర్ల పోస్టులు అన్ని కలిపి 1100 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో సెప్టెంబర్ 9 న డిఎస్సీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నియామక పరీక్ష (టిఆర్‌టి) పేరిట నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ అక్టోబర్ లో ముగిసి నప్పటికి నవంబర్ 20 నుంచి 30 వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్షల నిర్వాహణకు షెడ్యూల్ విడుదల చేసింది. పూటకో తిరకాస్.... రోజుకో అభ్యంతరం తెల్పింది. అంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పరీక్షలు వాయిదా పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థపై దృష్టి సారించి టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు మూతపడిన బడులన్ని తెరిపిస్తామని చెప్పడంతో నిరుద్యోగుల్లో ఆశలు నెలకొన్నాయి. ఉపాధ్యాయుల అర్హత పరీక్ష (టెట్) అర్హత వుంటేనే పదోన్నతులు కల్పిస్తామని, మరో వైపు డిఎడ్, బిఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు కూడా టెట్ అర్హత వుండి తీరాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఉపాధ్యాయుల బదిలీల పదోన్నతులపై

మిగతా 2లో

# మునుగోడు నియోజకవర్గం కేంద్రం ఆదర్శవంతంగా ఉండేలా ప్రధాన రహదారులు ఉండాలి

## - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## - మునుగోడు టౌన్ ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలి

## - మునుగోడుకు నాలుగు వైపులా నాలుగు గ్రాండ్ ఎంట్రన్స్ లను ఏర్పాటు చేయాలి

## - నియోజకవర్గంలో ఉన్న పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి రోడ్ల అభివృద్ధి కనెక్టివిటీ పై సమీక్ష సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం కేంద్రం ఆదర్శవంతంగా ఉండేలా ప్రధాన రహదారులు ఉండాలి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తమ క్యాంపు క్యాయాలయంలో నియోజకవర్గంలో ఉన్న పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి కనెక్టివిటీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టౌన్ ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలి అని అధికారులను ఆదేశించారు. మునుగోడుకు నాలుగు వైపులా నాలుగు గ్రాండ్ ఎంట్రన్స్‌లను ఏర్పాటు చేయాలి అని సూచించారు. మునుగోడు టౌన్ నల్గొండ, చండూరు రోడ్‌లో డివైడర్ ఏర్పాటు చేయాలన్నారు. డ్రైనేజ్, ఫుట్ పాత్‌ల నిర్మాణం కోసం ప్రపోజల్స్ పంపాలి అన్నారు. మునుగోడు నియోజకవర్గం నుండి జాతీయ రహదారులకు ఉండే కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధి గురుంచి పంచాయతీ రాజ్ నుండి ఆర్అండ్‌బి కి కన్వీరషన్ చేసుకునే రోడ్లు ఎన్ని ఉన్నాయి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటి ప్రపోజల్స్‌తో పాటు చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీల రోడ్ల అభివృద్ధి పై సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నల్గొండ జిల్లా పరిధి లో ఉన్న కచలాపురం నుండి వెలిమినేడు వరకు తాస్కాని గూడెం నుండి చండూరు వరకు మర్రిగుడ మండలం అంతంపేట నుండి శివన్నగూడెం వరకు ఈ మూడు రోడ్లును పంచాయతీ రాజ్ నుండి ఆర్ అండ్‌బికి కన్వెర్ట్ చేసుకుని డబల్ రోడ్లు చేయాలి అని అధికారులను ఆదేశించారు. దీనికి సంబందించిన ప్రాపొసల్స్ పంపాలని అధికారులకు ఆదేశించారు. బంగారి గడ్డ నుండి నాంపల్లి వరకు కల్వర్ట్ పనులను టేక్ అప్ చేయాలి తెలిపారు ముష్టిపల్లి నుండి మల్లేపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి ప్రపోజల్స్ పంపాలన్నారు. యాదాద్రి జిల్లా పరిధిలోని కొయ్యలగూడెం దేవులమ్మానాగారం నుండి పీపాల్ పాడు వరకు గుడి మల్కాపూర్ నుండి సర్వేలు వరకు సర్వేలు నుండి గుజ్జ,

# ఇంటి నిర్మాణం పై శిక్షణ పొందుతున్న భవన నిర్మాణ కార్మికులు



చండూరు, మేజర్‌న్యూస్ః మున్సిపల్ కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి పక్కన ఉన్న ఓల్డ్ గీత స్కూల్‌లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(ఎన్ ఏ సి) ఆధ్వర్యంలో గత 12 రోజులుగా గ్రామీణ భవన నిర్మాణ కార్మికులకు వృత్తి నైపుణ్యంపై ఇస్తున్న ప్రత్యేక శిక్షణ కొనసాగుతుంది. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు వారికి ఆ సంస్థ సెంట్రల్ ఇన్చార్జి ఎస్ డి అఫ్రోజ్ శిక్షణ ఇస్తున్నారు. ఇందులో మూడు బ్యాచులుగా విభజించారు. ఇందులో ఒక్కొక్క బ్యాచ్ కి 30 మంది చొప్పున ఉన్నారు. మొత్తం 90 మంది కార్మికులు శిక్షణను సద్వినియోగం చేసుకుంటున్నారు. 15 రోజులు శిక్షణ పూర్తి అయిన వారికి రూ.4500 ఇవ్వనున్నట్లు సంస్థ పేర్కొంది. మరో నాలుగు రోజులు మొదటి మూడు బ్యాచ్‌లు పూర్తి కానుంది. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్ డి అఫ్రోజ్ శిక్షణ కార్మికులకు కుట్టుడు విధానంపై అవగాహన, పలు సూచనలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆసక్తి గల లేబర్ కార్డు కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రాములు, శివాజీ భవన్ నిర్మాణకార్మికకక సంఘం అధ్యక్షులు చేన్నగాని శేఖర్, నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# ఎడ్ల రాజిరెడ్డి కుటుంబాన్ని పరామార్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః భువనగిరి మండల పరిదిలోని హనుమాపురం గ్రామ పంచాయితి సర్పంచ్ మరియు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎడ్ల రాజిరెడ్డి మరణించడంతో విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హనుమాపురం చేరుకుని వారి మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి,తన ప్రగాడ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

# మెగా డిఎస్సీ ఆగినట్టేనా.....?

(మొదటిపేజీ తరువాయి)

జాప్యం ఏర్పడింది. 44 సంవత్సరాలు దాటిన వారికి అర్హత లేనందున, 2010 ముందున్న వారు టెట్ రాయాల్సిన అవసరం లేదని, ఇప్పుడు టెట్ రాయాల్సిందేనని చెప్పడంతో గందరగోళం ఏర్పడింది. ఎస్‌జిటిలకు స్కూల్ అసిస్టెంట్ లుగా పదోన్నతి కల్పించాలంటే టెట్ అర్హత ఉండాలనే నిబంధన మేరకు పదోన్నతులు కొన్ని నిలిచి పోయాయి. అదే విధంగా తెలుగు, హిందీ పండిట్ లతో పాటు బాషా పండితులకు, పిఈటిలకు పదోన్నతుల అప్‌గ్రడియేషన్ ఇప్పటికి పూర్తి కాకపోవడంతో దశాబ్దాల తరబడి ప్రమోషన్లు లేక ఎస్‌జిటి క్యాడర్ లోనే విధులు నిర్వహించాల్సి వస్తుందని మొత్తం ప్రక్రియ కావాలంటే మరో నెల రోజుల గడువు అవకాశం ఉంది. అయితే ఈ లోపు లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే మెగా డిఎస్సీ ప్రకటన నిలిచిపోయే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. వచ్చే విద్యాసంత్సరంలోగా టీచర్ల ఖాళీలను భర్తీ చేసి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని నిరుద్యోగులు, ఉపాధ్యాయుల సంఘాలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాయి.

# ఆటో డ్రైవర్లకు నెలకు రూ॥10వేలే ఇచ్చి ఆదుకోవాలి

- ఎండీ ఇమ్రాన్



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు "ఆరు గ్యారంటి" పథకాలలో భాగంగా అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణంతో ,ఆటోవాలలకు ఇబ్బందులు కల్గుతుండడంతో,మానవతాదృక్పదంతో ఆటో వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాని కోరారు.శనివారం ఆటో యూనియన్ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు ఆటో వారు మాటలాడుతు ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బస్ సౌకర్యంతో తమ జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయని,అందుకు మానవతా దృక్పదంలో తమకు న్యాయం చేయాలని కొరారు. ఆనంతరం ఎండి ఇమ్రాన్ మాటలాడుతు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం చాలా మంచిది అయినప్పటికి ఆటో వారికి తీవ్ర ఇబ్బందులు ఏర్పాడుతున్నాయని తెల్పా. వీరి జీవన బృతి కింద ప్రతి నెల రూ॥10వేలే ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో వీరికి పార్కింగ్ స్దలం కేటాయించాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఆనంతరం నూతన కమీటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సామల భాస్కర్,డ్ల నరేష్,ఫ్రీనివాస్, శివ, ఉపేందర్, స్వామి, సతీష్ పాల్గోన్నారు.

# రామావత్ రంజానాయక్ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలో దంజిలాల్ తండా గ్రామానికి చెందిన రామావత్ రంజానాయక్ అకస్మంతంగా మృతి చెందదడంతో ఆయన కుటుంబాన్ని దంజిలాల్ తండా సర్పంచ్ లలిత భీమ్‌సింగ్ నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా రామావత్ రంజానాయక్ అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం అంత్యక్రియలకు వచ్చిన కుటుంబా సభ్యులతో పాటు, బంధుమిత్రులకు అన్నదానం సర్పంచ్ లలిత భీమ్‌సింగ్ నాయక్ తన సొంత ఖర్చులతో చేశారు.

# పలువురికి నివాళులర్పించిన అంతటి పారిజాత నరసింహ గౌడ్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన అరూరి నర్సింహ్, అంశల లక్ష్మమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం వారి సంతాప సభ కార్యక్రమంలో అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, చిర్రగొని శ్రీశైలం, అంతటి రాజు, మంకాల లింగయ్య, చీమల వీరేశం, నాతి బిక్షమయ్య, అంశల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు నియోజకవర్గం కేంద్రం

# ఆదర్శవంతంగా ఉండేలా ప్రధాన రహదారులు ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

గుజ్జ నుండి పలివెల వరకు జనగాం, ఆరుట్ల, మంచాల, ఇబ్రహీంపట్నం ఈ రోడ్లను పంచాయతి రాజ్ నుండి ఆర్అండ్‌బికి కన్వీరషన్ చేయడానికి ప్రపోజల్స్ పంపాలన్నారు. చౌటుప్పల్ నుండి సంగేమ్ వరకు చౌటుప్పల్ నుండి వలిగొండ వరకు ఫోర్ లైన్ ల కోసం ప్రపోజల్స్ పంపాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ, యాదాద్రి జిల్లాల పంచాయతీ రాజ్, రోడ్లు, భవనాల శాఖ అధికారులు డిసిసిబి డైరెక్టర్, పిఎస్‌సిఎస్ చైర్మన్, కుంభం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో

# వేలిమినేడులో వాలీబాల్ పోటీలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటును గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య ప్రారంభించి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడల్లో రాణించి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సురుకంటి సత్తిరెడ్డి కార్యదర్శి చిరగొని శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ, ఎన్ఎస్ యుఐ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ అంతటి సాయినాథ్, పార్టీ నాయకులు కంచుకొమ్ముల శ్రీనివాస్, దేశబోయిన మల్లేష్, ఉంగరాల పటేల్, చిరగొని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మాడవీధుల్లో ఊరేగింపుతున్న స్వామివారి జోడు సేవ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 38,76,091.



# ఘనంగా బొడ స్వామి పుట్టిన రోజు శుభాకాంక్షలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ స్వామి జన్మదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి స్వామి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల చిన్న మల్లయ్య, బోడ శ్రీనివాస్, ఏర్పుల పరమేష్ కుక్కల మోహన్, కొసనం అశోక్‌లు పాల్గొన్నారు.

# రైతు పంట పొలాల్లోకి చేరిన నీరు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి కాళేశ్వరం గోదావరి జలాలు గండి చెరువుకు వదిలారు. దీంతో గోదావరి జలాల కాలువ ఉదృతి పెరగడంతో. సైదాపురం పరిధి వద్ద గండిచేరువుకు వెళ్లే పైపులలో నీటి ఉధృతి చెత్తతట్టడంతో ఆగిపోయింది. దీంతో కాలువ పై నుండి పక్కన ఉన్న రైతుల పొలాల్లోకి నీళ్లు వెళ్లాయి. కాగా రెండు రోజుల క్రితం నాట్లు వేసిన పలువురు రైతులు పులపాక మల్లయ్య, పులపాక బిక్షపతి రాములు వరి నాట్లు పూర్తిగా మునిగి పోయాయి. సుమారు 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, రైతుల కోరుతున్నారు.

# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను సన్మానించిన సిపిఐ నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వేముల వీరేశంను సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నకరేకల్ లోని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబోక్కే ఇచ్చి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, నాయకులు వీరమల్ల వెంకటయ్య గౌడ్,ఎండి గౌస్, రచ్చయాదగిరి, గంగాపురం వెంకటయ్య,ఊట్కూరి కృష్ణ, కూనూరు లక్ష్మణ్, ఊట్కూరు శీను, మీసం గాలయ్య, కళ్లెం యాదగిరి, బింగి సైదులు, మీసం గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# వెల్లంకిలో వాలీ బాల్ టోర్నమెంట్ పోటీలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వాలీ బాల్ టోర్నమెంట్ పోటీలను, మాజీ ఎంపిటిసి సభ్యులు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తాటిపాము శేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు 1 ఎరోళ్ళ లక్ష్మమ్మ, వార్డు సభ్యులు, నగేష్,ఎడ్ల నరేందర్ రెడ్డి, తాటిపాముల కిరణ్ కుమార్, కోయిలకారి రాము, సాగర్ల సాయి పాల్గొన్నారు.

# ఘనంగా దేవి మెడికల్ సుధాకర్ జన్మదిన వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : దేవి మెడికల్ షాప్ నిర్వాహకుడు సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు తదితరులు హాజరై సుధాకర్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, పంచిపెట్టారు. షరీఫ్, నరేష్, కరీం, వీరారెడ్డి, తరుణ్ పాల్గొన్నారు.

# వెంకటయ్య దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

## కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

## వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని చాకలి షేర్ పల్లి గ్రామానికి చెందిన జినుకుంట్ల వెంకటయ్య గత పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కిందపడి మృతి చెందాడు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన దశదిన కార్యక్రమం సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని భార్యకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొల్లగొని. మల్లమ్మ జంగయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల. నాగభూషణం, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల గిరి, ఎరుకలి వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి జటావత్. హరినాయక్, తక్కలపల్లి మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నరసింహారెడ్డి, కేశగోని. వెంకటేష్ గౌడ్, బుచ్చయ్య గౌడ్, భాష, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ. రవి నాయక్, సాయి రెడ్డి గూడెం సర్పంచ్ కె.రవీందర్ గౌడ్, మద్దెల కొండల గౌడ్, శివ, బూడిద. వెంకటయ్య, షేక్ ఆసిఫ్ బాబా, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# కొమరబండ మత్స్య సొసైటీ చైర్మన్‌గా దేవపంగు వెంకటి

## మాజీసర్పంచ్ రవి గౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయం





కోదాడ, మేజర్ న్యూస్ : కొమరబండ మత్స్య సొసైటీ చైర్మన్‌గా దేవపంగు వెంకటి, వైస్ చైర్మన్‌గా దేవపంగు ముత్తయ్య విజయం సాధించారు. మాజీ సర్పంచ్ రవి గౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయం దక్కింది. కార్యదర్శి వేముల వీరబాబు గౌడ్ గెలుపొందారు. మాజీ అధ్యక్షుడు పసుపులేటి రామారావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సంపెట ఉపేందర్, డైరెక్టర్లు కామళ్ల వెంకమ్మ, సోందుబీ పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ నియోజవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

## హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. మకరరాశిలోని సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణ పుణ్యకాలమన్నారు. ఈ సంక్రాంతి ప్రజల ఇంటింటా నూతన వెలుగులు, సరికొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఐఎంఏ సిబ్బంది

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ హరిచందనను ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ తరపున మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఐఎంఏ నీలగిరి టీమ్ మెంబర్స్, సీనియర్ డాక్టర్స్ కలిసి మేడంకు పూల బొకేతో స్వాగతం చెప్పడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ నల్లగొండ నీలగిరి బ్రాంచ్ యొక్క స్థితిగతులు అలాగే ఎప్పుడు స్థాపించారు అనే విషయాలు కూలంకషంగా అడిగినారు. ఐఎంఏ డాక్టర్స్ కూడా డాక్టర్లపై, హాస్పిటల్స్ పై హాస్పటల్ సిబ్బందిపై జరుగుతున్నటువంటి అమానుషమైన చర్యలు దాడులు, గురించి చర్చించడమైనది. కలెక్టర్ పై విషయములకు సానుకూలంగా స్పందించి తప్పకుండా డాక్టర్ల హాస్పిటల్స్‌కు నర్సింగ్ హోమ్స్‌కు సిబ్బందికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పేసి, ఐఎంఏ డాక్టర్స్ కూడా సామాజిక కార్యక్రమంలో ముందంజలో ఉండాలని అలాగే గవర్నమెంట్ పరంగా చేసే ప్రతి కార్యక్రమం కూడా తమ సహాయ సహకారాలు కావాలని కోరినారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో ప్రెసిడెంట్ డాక్టర్ అనిత రాణి, జనరల్ సెక్రటరీ డాక్టర్ రమేష్, ట్రెజర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేశ్వరి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, మాజీ తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి. హెచ్. పుల్లారావు, అలాగే నల్లగొండ పట్టణంలో ఉన్నటువంటి సీనియర్ వైద్యుడు ఐఎంఏ సలహాదారుడు డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కుంభం గెలుపు కోసం మొక్కులు తీర్చుకున్న పెంట ప్రవీణ్ కుమార్



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రేస్ అభ్యర్ధిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందాలని కోరిన కోర్కెను భగవంతుడు తీర్చినందుకు ,కాంగ్రేస్ నాయకులు పెంట ప్రవీణ్ కుమార్ శబరి అయ్యప్ప కొండ ఎక్కి అక్కడ తన మొక్కును చెల్లించుకుని,తిరిగి తిరుపతి వెంకటేశ్వ స్వామిని దర్శించుకుని తలనీలాలు సమర్పించి,భగవంతుని దగ్గర తీసుకు వచ్చిన ప్రసాదంను శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో అందజేసారు.వీరి వెంట పలువురు కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

# అయోధ్య సీతారాముల అక్షింతల పంపిణీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేని గూడెంలో అయోధ్య రాముని వారి అక్షింతలు వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం హనుమాన్ గుడి రేణుక ఎల్లమ్మ గుడి ముత్యాలమ్మ గుడి పెద్దమ్మ గుడి కోట మైసమ్మ గుడి బొడ్రాయి గుడుల శుభ్రపరచి భక్తి శ్రద్దలతో ప్రతి గడపగడపకు వెళ్లి అక్షంతలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్, ఎడ్ల మహాలింగం, ఆనంద్ చొప్పరి లింగస్వామి, నాగరాజు, నాగిల్ల సుఖేందర్ చొప్పరి రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : 6, 19, 13, 14, 27 వార్డుల్లో సీసీ రోడ్లను ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, లక్ష్మీనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, రమాదేవి నిరంజన్, చందర్ రావు, కొల్లా ప్రసన్న లక్ష్మి కోటిరెడ్డి, షాబుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.



# ఆలయాలలో కర్ణాటక మాజీ మంత్రి, ఆలేరు ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు






యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శనివారం కొలనుపాక సోమేశ్వర, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి రేవన్న, విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయంలో యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో కర్ణాటక మాజీ మంత్రి రేవన్న, విప్ బీర్ల ఐలయ్య, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి రేవన్నకి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో శివుడికి,లక్ష్మీ నరసింహుడికి ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం,హారతి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు శాలువతో సన్మానించారు. అనంతరం బీర్ల నివాసానికి రేవన్నను స్వాగతించిన బీర్ల ఐలయ్య స్వామి వారి చిత్రపటాన్ని అందించి శాలువతో సన్మానించారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన చింతపల్లి గౌడ సంఘం నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి నివాసంలో తెలంగాణ కళ్ళు గీత కార్మికుల సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం. ప్రభాకర్ గౌడ్‌ను కలిసి శాలువాలతో సన్మానించి, పుష్ప గుచ్చాలని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. ప్రతి కల్లుగీత కార్మికునికి అండగా నేనుంటానని వారు తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా తెలంగాణ కల్లుగీత కార్మికుల సమన్వయ సంఘాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాలగోని బాలరాజ్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, ఎలుకట్టి విజయకుమార్ గౌడ్, మండల కమిటీ అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్, జిల్లా కన్వీనర్ పెద్ద జంగయ్య గౌడ్, జిల్లా నాయకులు అనంతుల మల్లేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, మండల ఉపాధ్యక్షుడు పందుల యాదయ్య గౌడ్, మండల కార్యదర్శి గండు శీను గౌడ్, కోశాధికారి అనంతుల చిన్న మల్లేష్ గౌడ్ పోలేపల్లి గౌడ సంఘం అధ్యక్షులు ముద్దం, కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ ముద్దం కృష్ణయ్య గౌడ్, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు జెల్లా న.రసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం వృద్ధులకు మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిడమానూరు ఎండిఓ ప్రమోద్ కుమార్, ఏఎస్ఐ జోజి పాల్గొన్నారు. శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షుడు సిరిప్రగడ శ్రీనివాస శర్మ, ముఖ్య సలహాదారులు రుద్రాక్షి నరసింహ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జన్నపాల రమేష్, పి ఆర్ టి యు జిల్లా నాయకులు పాంపాటి శ్రీనివాస్, మధు, బత్తుల సూరయ్య, బొజ్జ పుల్లయ్య, శ్రీనివాస్ ప్రసాద్, మంగ నాయక్, గొల్లపల్లి ప్రభాకర్, ఫ్రెండ్స్ యూత్ క్లబ్‌ప్రెసిడెంట్ గొల్లపల్లి అఖిల్ పాల్గొన్నారు.

# కుంభం కీర్తి రెడ్డి చేతుల మీదగా గాలి పటాలను చిన్నారులకు అందజేసిన దండు నరేష్



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః సంక్రాలి పండుగను పురష్కరించుకుని భువనగిరి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలోని చిన్నారులకు భువనగిరి పట్టణ ఐఎన్‌టియూసీ అద్యక్షులు మరియు సంపతన్న యువ సేన రాష్ట్ర అధ్యక్షులు దండు నరేష్ ఆద్వర్యంలో యువ పారిశ్రామిక వేత్త కుంభం కీర్తి రెడ్డి చేతుల మీదగా చిన్నారులకు గాలి పటాలను అందజేసారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ కాంగ్రేస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,దర్గాయి హరిప్రసాద్,మంగ ప్రవీణ్ పిట్టల బాలరాజు,సామల రవీందర్,మహేందర్,తదితరులు పాల్గోన్నారు.

# పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజల సహాయ సహకారాలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి, సంక్రాంతి క్రీడలు కబడ్డీ, కో,చెస్, క్యారమ్స్, క్విజ్, త్రాడులాగుట, ముగ్గుల పోటీలతో పాటు డాక్టర్లు రావూరి శివప్రసాద్, సుదర్శనాయుడు, వేలు, డియస్‌ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దగ్గుపాటి బాబురావుల సౌజన్యంతో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు సంకల్ప ఆర్డినేషన్ ఖమ్మం వారి సహకారంతో ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు, రక్తదానం నిర్వహించడం అభినందనీయమని, తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆనవాయితీగా వస్తున్న పండుగలు సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో సంక్రాంతి సంబరాల కన్వీనర్ మహ్మద్ నిజాముద్దీన్, ఎంపిటిసి వల్లభనేని విజయలక్ష్మి, అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా సంక్రాంతి వేడుకలు





భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ సంస్కృతులు, సాంప్రదాయాలు ప్రతిబింప చేసే పండుగ సంక్రాతి పండుగ అని యువ పారిశ్రామిక వేత్త కుంభం కీర్తిరెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో యువజన కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు మరియు వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆద్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు యువ పారిశ్రామిర వేత్త కుంభం కీర్తి రెడ్డి పాల్గోని మహిళలు వేసిన రంగు రంగుల ముగ్గులను పరిశీలించినారు.వీరితో భువనగిరి సీనియర్ కాంగ్రేస్ నాయకులు, భువనగిరి మున్సిపాల్ కాంగ్రేస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, భువనగిరి మున్సిపాల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గోన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కుంభం కీర్తి రెడ్డి మాటలాడుతు తెలంగాణ సంస్కృతులకు, సాంప్రదాయాలకు ఈ ముగ్గుల పోటీలు ప్రతిబింప చేసే విధంగా ఉన్నాయని తెల్పారు. ఈ సంక్రాంతి పండుగ అంటేనే రైతన్నలు పండించిన ధాన్యంలు చేతికి వచ్చేవి అని, ఈ సందర్బంగా రైతన్నలకు మరియు భువనగిరి నియోజక వర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెల్పారు.ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమములో యువజన కాంగ్రేస్ భువనగిరి అసేంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తి.దళిత జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్,కొల్లూరు రాజు, బండారు రవి వర్దన్, చల్లగురుగుల రఘుబాబు,మాటూరి బాలేశ్వర్ పాల్గోన్నారు.

భువనగిరి పట్టణంలోని సర్దార్ కాలనీలో మాటూరి ఆశోక్ ఆద్యక్షతన



సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. కాలనీకి చెందిన పలువురు మహిళలు రంగు రంగుల ముగ్గులను వేసి అహుతులను ఆలరింపజేసారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా యువ పారిశ్రామిక వేత్త కుంభం కీర్తి రెడ్డి పాల్గోని ముగ్గులను పరిశీలించి గెలుపోందిన విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ సందర్బంగా కాలనీ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెల్పి, రాబోయో రోజులలో ప్రతి కాలనీని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సహకారంతో అబివృద్ది చేస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో కాలనీ ప్రదాన కార్యదర్శి బండారు బాల నర్సయ్య,కోశాధికారి బాలస్వామి,కనకాల సుదర్శన్, యశోదర, మంజుల, బాలమణి తదరులు పాల్గోన్నారు.

**నార్కట్‌పల్లి :** నార్కెట్‌పల్లి పట్టణంలోని హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటిల కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే పల్లె పండుగ అని, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అన్నారు. ముగ్గుల పోటిల ద్వారా కొత్త తరానికి ముగ్గుల పై ఆసక్తిని కలిగేలా చేసిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్ధిక స్వావలంబన కలిగిస్తే కుటుంబాలను బాగుంటాయన్న దూర దృష్టితో ఆలోచించి వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్ధానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, స్ధానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**చిట్యాల :** క్రీడలు, ముగ్గుల పోటీలు యువతీ యువకులలో ఐక్యతను, స్నేహాన్ని



పెంచుతాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం నాడు డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను యంపిటిసి మెంబర్ దేశబోయిన స్వరూప, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మలతో కలిసి ప్రారంభించారు. ముగ్గుల పోటీలు విద్యార్థులు, మహిళలలోని సృజనాత్మకతను వెలికితీస్తాయని అన్నారు. ఆనవాయితీగా సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ, చెస్, క్యారం వంటి క్రీడా పోటీలు నిర్వహించే యువజన, విద్యార్థి సంఘాల నాయకులను ఆమె అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల జెండాను యంపిటిసి మెంబర్ స్వరూప, డివైయఫ్ఐ జెండాను ఆ సంఘ నాయకులు కూరాకుల బాలరాజు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నెలికంటి నర్సింహా, నాతి వెంకట్రామయ్య, పంది నరేష్, నర్సింహా, గోలి సాయికిరణ్, మామిడి రాములు, రాంరెడ్డి, పవన్ పాల్గొన్నారు.

**చింతపల్లి :** మాల్ ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో సంక్రాంతి పండుగ సంద



ర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ఆటపాటలు నిర్వహించారు .ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మండలంలోని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆమె అన్నారు. అదేవిధంగా మండల ప్రజలందరికీ, స్కూలు విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, పాఠశాల సిబ్బంది, అధ్యాపకులు కలమ్మ, శంకర్, యాదయ్య, పిటి రమేష్, సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**కోదాడ :** కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో వాసవీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. డిస్టిక్ట్ గవర్నర్ కమలాకర్, కోశాధికారి లక్ష్మయ్య హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడు వంగవేటి నాగరాజు, సెక్రటరీ చిత్తలూరు భాస్కరరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.







వంగవేటి వెంకట గురుమూర్తి, పబ్బా గీత, గరిణె శ్రీనివాసరావు, చల్లా విజయ్ శేఖర్, జగిని ప్రసాద్, సైదారావు, యాదా రాణి, చల్లా లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్ బాబు, పైడిమర్రి సతీష్, బండారు శ్రీనివాసరావు, సేకు శ్రీనివాసరావు, సేకు రమేష్, పత్తి నరేందర్, గుడుగుంట్ల సాయి వాసు నారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం చేద్దాయి సిపిఎం





సమాజంలో పేద ధనిక తారతమ్యం లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా సిపిఎం పనిచేస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి సలీం అన్నారు. శనివారం 11వ వార్డు కతాలగుడం కమ్యూనిటీ హాల్ దగ్గర సిపిఎం సీనియర్ నాయకులు పజ్జూరి నరసింహ జ్ఞాపకార్ధం సిపిఎం 11వ వార్డు శాఖ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వ్యవసాయం ఆధారితంగా పంటలు ఇంటికొచ్చి రైతు ఆనందంగా జరుపుకునే పండుగ అని ఆ సందర్భంగా అందరూ కలిసి రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి జరుపుకుంటారని అన్నారు. ఆ రంగురంగుల రంగవల్లుల్లాగా ప్రజల జీవితాలు కూడా ఆనందంగా సంతోషంగా కొనసాగాలని ఆశించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ప్రజలందరూ పండుగల సందర్భంగా పేద ధనిక తారతమ్యాలు మరిచి కుల మతాలకతీతంగా అందరూ కలిసి ఉండాలని కోరారు. నూతన ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా సిపిఎం పేదల పక్షాన ఉంటుందని తెలిపారు. 11వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, సిసి రోడ్లు వేసి డ్రైనేజీ నిర్మించకపోవడంతో మురికి నీరు రోడ్ల మీదికి వచ్చి ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. కతాలగూడెంలో నీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతుందని అన్నారు. అనంతరం మొదటి ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది మొదటి బహుమతి ధరణికోట ఆమని, రెండవ బహుమతి గుండె దుర్గా ప్రసన్న, మూడవ బహుమతి రేవల్లి కావేరిలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, భూతం అరుణ, 11వ వార్డు శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, కమిటీ సభ్యులు దండెంపల్లి మారయ్య, యాదయ్య, జానమ్మ, పజ్జూరి నరసింహ కుటుంబ సభ్యులు పజ్జూరు యాదయ్య, పనస యాదయ్య, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఆర్.పి.మమత, వార్డు మహిళలు పామనగుండ్ల కళావతి, షాహిన్, వడ్డేపల్లి ధనమ్మ, లింగమ్మ, సంధ్య పాల్గొన్నారు.



**రామన్నపేట :** మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో సంక్రాతి సందర్భంగా ప్రముఖ వ్యాపారా వేత చల్ల తేజ శ్రీ సహకారంతో ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. మహిళలు పెద్ద ఎత్తున ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత తేజశ్రీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల కృష్ణయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ ఉప్పు ప్రకాష్, బత్తిని వెంకటేష్, నీల ఐలయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువతి యువకులు మహిళలు పాల్గొన్నారు. అనంతరం యువకులకు క్రికెట్ కిట్టు అందజేశారు.

సూర్య



# సాయి యాదాద్రి సేవా సంస్థ సేవలు మరువలేనివి

### - కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సాయి యాదాద్రి సేవా సంస్థ సేవలు మరువలేనివని స్థానిక కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల తంగడపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు గాద నరసింహ-కమలమ్మ చిన్న కుమారుడు గాదె బాబురావు రామోజీ ఫిలిం సిటీ లో టెక్నీషియన్ గా పనిచేస్తున్నారు. పని ముగించుకుని ఫిలిం సిటీ ముందు రోడ్డు దాటుతుండగా వెనకనుంచి లారీ వచ్చి ఢీ కొట్టింది. దానితో రెండు చేతులు, ఎడమ కాలు విరిగింది. కార్పొరేట్ ఆసుపత్రిలో లక్షలు దార పోసి వైద్యం చేయించారు. ప్రాణాపాయానికి ఎటువంటి హాని లేదు. కానీ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రిపోర్టర్ సిలివేరు శ్రీనివాస్ ద్వారా సాయి యాదాద్రి సేవా సంస్థ అధ్యక్షులు దబ్బేటి అశోక్‌కు తెలియజేయగా వెంటనే స్పందించిన సాయి యాదాద్రి సేవా సంస్థ వారు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను స్థానిక కౌన్సిలర్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల చేతుల మీదుగా బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ మాట్లాడుతూ గతంలో మున్సిపల్ పరిధిలో ఉన్న నిరుపేదలకు ఈ సేవా సంస్థ ద్వారా సేవలందించారని కొనియాడారు. సాయి యాదాద్రి సేవా సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు దాసోజు బిక్షమాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు మంచి కంటి రమేష్ గుప్తా, సాయి యాదాద్రి సేవా సంస్థ పెద్ద కొండూరు ఆశ్రమం ప్రధాన కార్యదర్శి జె వై శెట్టి, కార్యదర్శి మహేష్, చినుకాని యువరాజు, గ్రామస్తులు దాసరి వెంకటేష్, మనోహర్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డులో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధి 14వ వార్డులోని ముత్యాలమ్మ కాలనీ లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన నాయకులు సందగళ్ళ కిరణ్ గౌడ్ పాల్గొన్ని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలకు భారత దేశం మరియు హిందూ మత గొప్పతనం తెలియజేసి గొప్ప ఆధ్యాత్మిక ,తత్వవేత్త గా స్వామి వివేకానంద ప్రాచుర్యం పొందారు అని అన్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ మఠం స్థాపించి ఆయన ప్రసంగలతో యువతకు దిశ నిర్దేశం చేస్తూ ప్రజా సేవకు చైతన్యం చేస్తూ ప్రపంచంలో గొప్ప ప్రభావం చూపించారు అని అన్నారు. నేటి యువత ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొని సమాజానికి ఉపయోగపడుతూ నలుగురికి ఆదర్శంగా నిలిచేలా నడుచుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువకులు చెనగోని శివప్రసాద్, ఉడుగు నవీన్, ఇతగొని వినయ్,నాగరాజు,సిద్దు, సన్నీ,శివ,అజయ్, ఉదయ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు

# సుర్కంటి వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు






చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్కంటి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వెంకటరెడ్డి అభిమానులు చౌటుప్పల్ పురపాలక పరిధిలోని లింగారెడ్డి గూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థికి సైకిల్ ను మరియు నిరుపేద ప్రజలకు బియ్యాన్ని మున్సిపల్ చైర్మన్ చేతుల మీదగా వారికి అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. సుర్కంటి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా నిరుపేదలకు సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు వెంకటరెడ్డి కలకాలం కన్నుల పండుగగా ఆయురారోగ్యాల తో సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నానని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, నాయకులు గుండు మల్లయ్య గౌడ్, మొగుదల రమేష్ గౌడ్, ఉబ్బు వెంకటయ్య, శామకూర రాజయ్య, మల్కాపురం నరసింహ, లగ్గోని వెంకటేశం, చరణ్, తోర్పునూరి రవి, బొంగు శీను, నల్ల బాలరాజు, తెదేపా నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తళ్లాసింగారంలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు




చౌటుప్పల్, మేజర్ న్యూస్ : అయోధ్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా చౌటుప్పల్ మండలం తాళ్ల సింగారం గ్రామానికి వచ్చిన రామయ్య అక్షింతలకు స్థానిక దేవాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం గ్రామంలోని ఇంటింటికి రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ సూర్వి నరసింహ గౌడ్, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, నాయకులు నల్ల అంజయ్య యాదవ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు నల్ల శివప్రసాద్, బూత్ అధ్యక్షులు భారత్ రాజ్ తరుణ్ ,భత్తుల రాజ్యలక్ష్మి, గుత్తా శ్రీధర్ రెడ్డి, కొసనం రామిరెడ్డి, కొసనం రాకేష్ రెడ్డి, నల్లా లింగస్వామి, ఎడ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో ప్రముఖులు







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేరు వేరుగా కుటుంబ సమేతంగా దర్శించుకున్న ప్రముఖులు 1) వి.పి. గౌతమ్ ఐఏఎస్ ఖమ్మం జిల్లా కలెక్టర్,2) గంజి కమలావర్ధన్ రావు ఐఏఎస్ సెంట్రల్ గవర్నమెంట్ ఫుడ్ సేఫ్టీ అండ్ అథారిటీ ఆఫ్ ఇండియా,3) శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ సెంట్రల్ జోన్ తెలంగాణ డిసిపి, వీరు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా వీరికి సూపర్డెంట్ రాజన్ బాబు లడ్డు ప్రసాదం అందజేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### సింగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి అన్నారు.శనివారం మండలంలోని సింగారం గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో, సింగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించినారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కింద రూ.3000 రెండవ బహుమతి కింద రూ.1500 అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగారం మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభం భూపాల్ రెడ్డి,కుంభం వెంకట్ రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, ఉప్పునూతల వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ నాయకులు సోమగొని రమేష్ కట్టుముళ్ళ వెంకట్ రెడ్డి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఇండ్ల నాగరాజు,ఆర్ఎంపీ డాక్టర్ రాజు, గజ్జెల నరేందర్ యువకులు పాలకూరి చందు,శివ,ఉప్పునూతల భాస్కర్ పాల్గొన్నారు.



# వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారి

## – రహదారులపై వాహనాల రద్దీ
## – పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ క్లియర్ చేసిన పోలీసులు
## – ట్రాఫిక్‌ని పరిశీలించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు







చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ కోసం పట్టణం నుండి పల్లెలకు చేరుతున్న ప్రజలతో ఉమ్మడి జిల్లాలోని జాతీయ రహదారులన్నీ రద్దీగా మారాయి హైదరాబాద్ –విజయవాడ, హైదరాబాద్– వరంగల్ జాతీయ రహదారులపై వెళ్లే వాహనాల రద్దీ విపరీతంగా శనివారం పెరిగింది. పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరగడంతో చౌటుప్పల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. శుక్రవారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో గురువారం సాయంత్రం నుంచే పట్టణం నుండి పల్లెలకు వాహనాల జోరు మొదలైంది. గురువారం నుంచే పట్టణ ప్రజలు తమ సొంత ఊర్లకు బయలుదేరి వెళ్లడంతో రహదారి మొత్తం వాహనాల రద్దీగా మారింది. వాహనాలు నాలుగు వరుసలుగా కదిలి వెళ్తున్నాయి ఆర్టీసీ బస్సులు, లారీలకు, ద్విచక్ర వాహనాలకు వెళ్ళటానికి అవకాశం లేకుండా ఎక్కువగా కార్లు రహదారిపై పరుగులు తీస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పలేదు.

***– ట్రాఫిక్‌ను పరిశీలించిన రాచకొండ సిపి సుధీర్ బాబు***

శనివారం జాతీయ రహదారిపై హైదరాబాద్– విజయవాడ వైపు వెళ్లే వాహనాల సంఖ్య ఎక్కువగా పెరిగింది. హైవేపై పంతంగి టోల్ ప్లాజా నుంచి చౌటుప్పల్ లక్కారం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద శనివారం వాహనాల రద్దీ ఎక్కువగా పెరగడంతో రాచకొండ సిపి సుధీర్ బాబు స్వయంగా పాల్గొని ట్రాఫిక్‌ను పరిశీలించారు. రహదారిపై ట్రాఫిక్ ఏర్పడకుండా, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వాహనాలు త్వరితగతిన వెళ్లేటట్టు చూడాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ఏ సి పి వై మొగిలయ్య, దామోదర్, ప్రభాకర్, సిఐ దేవేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధర్యంలో

# మహిళలకు చీరల పంపిణీ

## సిరిప్రగడ శ్రీనివాస శర్మ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో నేడు నిడమనూరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వృద్ధులకు, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షుడు సిరి ప్రవర శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిడమనూరు ఎండిఓ ప్రమోద్ కుమార్, నిడమనూరు ఏ.ఎస్.ఐ జోజి పాల్గొని చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. మా సేవా సంస్థ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముందు ముందు ఇంకా మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ మహిళా అధ్యక్షురాలు పులిజాల నాగశ్రీ, సలహాదారులు రుద్రాక్షి నరసింహ, ప్రధాన కార్యదర్శి గాదె కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జన్నపాల రమేష్, పి.ఆర్.టి.యు జిల్లా నాయకులు పాంపాటి శ్రీనివాస్, మధు, బత్తుల సూరయ్య, బొజ్జ పుల్లయ్య, శ్రీనివాస ప్రసాద్, మంగ నాయక్, గొల్లపల్లి ప్రభాకర్, గొల్లపల్లి అఖిల్, శ్యాం కుమార్, గణేష్, సాయి లిఖిత్, సయ్యద్ జీవన్, వెంకట్, రాములమ్మ ఎల్లమ్మ, పార్వతమ్మ, కోటమ్మ, రాజమ్మ పాల్గొన్నారు.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆవుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్ధ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్ళు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్ళు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం.

సూర్య



# రాష్ట్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దేవరకొండ నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రితో చర్చించారు. అదే విధంగా మా ప్రాంతానికి అధిక నిధులు వెచ్చించి తోడ్పాటు అందించాలని రాష్ట్ర మంత్రిని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించారు.

# మంద కృష్ణ మాదిగను కలసిన ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః ఇటివల యాదాద్రిభువనగిరి జిల్లా నూతన ఎంఆర్‌పిఎస్ ఆధ్యక్షులుగా నియమితులైన దుబ్బ రామకృష్ణ మహజన నేత మందకృష్ణ మాదిగను అయన నివాసంలో కలసి పుష్పగుచ్చం ఇచ్చి సంక్రాంతి శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా వీరితో పాటు ఇటుకుల దేవేందర్ మాదిగా,సందుల శ్రీనివాస మాదిగ,పల్లెర్ల సుధాకర్ మాదిగ,మొగిలిపాక సత్తయ్య మాదిగ,కుశంగుల కుమార్ మాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ,పల్లెర్ల రామ చంద్రమాదిగ,మద్దూరి నర్సింగ్ మాదిగ,సలిగంజి బిక్షపతి మాదిగ,కొల్లూరు హరీష్ మాదిగ తదితరలు పాల్గొన్నారు.

# చింతకుంట్లలో ఇంటింటికి అయోధ్య అక్షింతలు అందజేత

## పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండలం పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో శనివారం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికి తిరుగుతూ అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు చేశారు, మహిళలు యువతులు కోలాట లాట ఆడుతూ అందర్నీ ఆకర్షించారు. అయోధ్య అక్షింతలతో గ్రామ మొత్తం పండుగ వాతావరణం నెలకొల్పినట్లు అయింది. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ డా దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో రాముడు ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించాలని అయోధ్య కమిటీ సూచనలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల సర్పంచి పంది రుద్రమ్మశ్రీను, వెంకటయ్య, దొడ్డి మధు, ముత్యాలు, అంజయ్య, ముచ్చర్ల వెంకటేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

## ప్రజలకు సేవ చేయలేని డాక్టర్లు వెళ్లిపోవచ్చు

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రజలకు పూర్తిగా నమ్మకం కలిగేలా డాక్టర్లు వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి డాక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పేద ప్రజలకు సరిగ్గా వైద్యం అందించని డాక్టర్లను ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలను అక్కడున్న డాక్టర్లను ఆయన అడిగి తెలుసు కున్నారు. టెక్నికల్ స్టాఫ్, నాన్ టెక్నికల్ స్టాఫ్ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేవ చేయాలని అనుకున్న వైద్యులు ఉండాలని ఇంట్రెస్ట్ లేని వైద్యులను వెళ్లిపొమ్మని ఎమ్మెల్యే వారికి సూచించారు. వైద్య సిబ్బంది హాజరు పట్టికను ప్రతినెల చెక్ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవ అందించే లక్ష్యంతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రికి అల్లరి మూఖ చేసే యాక్టివిటీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఎస్ఐని ఆదేశించారు. పేద ప్రజలకు అవసరమయ్యే మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. 12 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్దతితో సెకండ్ ఏఎన్ఎంలు గా పనిచేస్తున్న తమను ప్రభుత్వం రెగ్యులర్ చేయలేదని ఇకనైనా తమ సేవలను గుర్తించి క్రమబద్ధీకరించాలని వారు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేసిన విధంగా అవుట్ సోర్సింగ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించి డ్యూటీలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల ఎక్‌గ్రేసియా ప్రకటించాలని కోరారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ లో యాడ్ చేయాలని వారు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ మాతృనాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ శంకర్‌నాయక్, పీహెచ్సీ వైద్యాధికారి దీపక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక మొదటిసారి మండలానికి వచ్చిన సందర్భంగా రాజగోపాల్ రెడిడని ఘనంగా సన్మానించారు. తాసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, వైద్య సిబ్బంది సెకండ్ ఏఎన్ఎంలు, పంచాయితీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు.

# పిఆర్టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చిట్యాల, మేజర్‌న్యూస్ : పీఆర్టియు తెలంగాణ క్యాలెండర్‌ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభ గల ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధన అందుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేస్తామన్నారు.ఉపాధ్యాయుల సమస్యలని కూడా ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ఉపాధ్యాయుల శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఉపాధ్యాయుల సమస్యల గురించి ఎమ్మెల్యేకు తెలుపగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుద్ధ కృష్ణమూర్తి, చిట్యాల మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు రెబల్లె శరత్,బండ విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గరిశే అంజయ్య, పంతంగి కరుణాకర్ గౌడ్, పోశం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

## క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభించిన విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు.యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో, బొమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి క్రీడల్లో ముందున్న ఎంజా నిషాను ఈ సందర్భంగా సన్మానించారు. క్రీడాకారులు,ప్రజాప్రతినిధులతో కలసి క్రికెట్ ఆడారు,క్రీడాల తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని బీర్ల ఐలయ్య క్రీడాకారులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు పోలేపల్లి గ్రామానికి చెందిన కాసోజు పద్మమ్మకు నెల రోజులకు సరిపోవును నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. అభాగ్యులకు, ఆపదలో ఉన్న వారికి, విద్యా, వైద్యంతో పాటు నిత్యవసర వస్తువులు సరుకులు పంపిణీల ముందు ఉంటామని చైర్మన్. తెలిపారు. ప్రతినెల పదిమందికి పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ సందర్భంగా పద్మమ్మ ముత్తుకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ పగడాల .ముత్తుకు వివిధ గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్ తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభం

## హాజరైన ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : 9వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతి హాజరై ముగ్గుల పోటీలు తిలకించారు. అదే వార్డులో సీసీ రోడ్డును ప్రారంభించారు. కౌన్సిలర్లు మదార్, సామినేని ప్రమీల, వంటిపులి వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.